24-03-2025
సోమవారం
మల్కాజిగిరి

jayabherinews

JAYABHERIDAILY.COM


ప్రభాత
# జయభేరి

తెలుగు దినపత్రిక

ప్రజల పక్షాన అక్షర యజ్ఞం

సంపుటి : 02 | సంచిక : 184 | పేజీలు : 8 | వెల : 4

ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి









# పోలీసులు రిటైర్ అయినా వదలిపెట్టం

**ఏడాదిలోనే కాంగ్రెస్ పాలనపై ప్రజలు విసుగు చెందారన్నారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. పదేళ్లలో కేసీఆర్ చేసిన పనులనే ప్రజలు చెప్పుకుంటున్నారన్నారు. తెలంగాణలో మళ్లీ అధికారం బీఆర్ఎస్‌దేనని జోస్యం చెప్పారు. 75ఏళ్ల దేశ చరిత్రలో కేసీఆరే నెంబర్ వన్ సీఎం అన్నారు కేటీఆర్. సీఎంగా కేసీఆర్ ఫెయిల్ కాలేదన్నారు.**

**జయభేరి, హైదరాబాద్ :**

కేసీఆర్ కాంగ్రెస్ మోసాల గురించి ముందే చెప్పారన్నారు. ఆయన మాటలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో స్థానిక నాయకత్వం విఫలమైందన్నారు. కేసీఆర్ కంటే రెట్టింపు సంక్షేమం అందిస్తామని అత్యాశ చూపి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు కేటీఆర్. కరీంనగర్ గడ్డ.. గులాబీ పార్టీ అడ్డా అని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్‌కు, తెలంగాణ ఉద్యమానికి ఊపిరిలూదింది కరీంనగరేనన్నారు. కార్యకర్తలే పార్టీకి వెన్నుముక అన్నారాయన. కార్యకర్తలను వేధించేవారి భరతం పడతామన్నారు కేటీఆర్. కార్యకర్తలపై అన్యాయంగా కేసులు పెట్టిన పోలీసులు రిటైర్ అయినా.. విదేశాల్లో ఉన్నా వదిలిపెట్టబోమని హెచ్చరించారు. తాను కేసీఆర్ అంత మంచోడిని కాదని.. ఎవ్వరినీ వదిలి పెట్టే ప్రసక్తే లేదంటూ మాస్ వార్నింగ్ ఇచ్చారు. కేసులను ఎదుర్కొని పార్టీ కోసం నిలబడ్డ కార్యకర్తలకు తగిన గుర్తింపు ఉంటుందన్నారు కేటీఆర్. వారికి తప్పకుండా పదవులిచ్చే బాధ్యత తనదేనన్నారు. సిల్వర్ జూబ్లీ వేడుకల్లో కార్యకర్తలంతా ఉత్సాహంగా పాల్గొనాలన్నారు. ఏప్రిల్ 27న వరంగల్‌లో జరిగే పార్టీ ఆవిర్భావ సభకు క్యాడర్ భారీ ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పాలనలో అన్నదాతలు అరిగోస పడుతున్నారన్నారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్. ఆఖరికి బీఆర్ఎస్ పోరాడితేనే పంటలకు నీళ్లిచ్చిరన్నారు. రేవంత్‌కు మూటలు మోయడం తప్ప పాలన చేతకాదని విమర్శించారు కేటీఆర్. ఉద్యోగులకు ఒకటో తారీఖు జీతం ఇస్తున్నామని చెప్పుకునే రేవంత్ రెడ్డి సర్కార్.. 5 డీఏలు బాకీ ఉందని ఆరోపించారు.




# ఉప్పల్‌లో సన్'రైజర్స్'

**రాజస్థాన్‌పై ఘన విజయం**

**ఇషాన్ సూపర్ సెంచరీ సన్‌రైజర్స్ హైదరాబాద్ 286-/6**

**జయభేరి, హైదరాబాద్ :**

ఐపీఎల్ 18వ సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ అదిరిపోయే బోణీ కొట్టింది. నిరుటి సీజన్ జోరును ఏమాత్రం తగ్గకుండా కొనసాగిస్తూ భారీ విజయంతో కదంతొక్కింది.ఆదివారం ఉప్పల్ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో హైదరాబాద్ 44 పరుగుల తేడాతో రాజస్థాన్ రాయల్స్‌పై ఘన విజయం సాధించింది. తొలుత ఇషాన్ కిషన్(47 బంతుల్లో 106 నాటౌట్, 11ఫోర్లు, 6సిక్స్‌లు), ట్రావిస్ హెడ్(31 బంతుల్లో 67, 9ఫోర్లు, 3సిక్స్‌లు) చెలరేగడంతో హైదరాబాద్ 20 ఓవర్లలో 2866 స్కోరు చేసింది. ఐపీఎల్ చరిత్రలో ఇది రెండో అత్యుత్తమ స్కోరు. తుషార్ (3 44), తీక్షణ(252) రాణించారు. లక్ష్యఛేదనలో రాజస్థాన్ 2426 స్కోరుకే పరిమితమైంది. జురెల్(35 బంతుల్లో 70, 5ఫోర్లు, 6సిక్స్‌లు), శాంసన్(37 బంతుల్లో 66, 7ఫోర్లు, 4సిక్స్‌లు) అర్ధసెంచరీలతో ఆకట్టుకున్నారు. సిమ్రన్‌జీత్‌సింగ్ (246), హర్షల్‌పటేల్ (234) రెండేసి వికెట్లు తీశారు. ఇషాన్‌కు 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' దక్కింది.



# రేషన్ కార్డు ఉన్నవారికి ఏప్రిల్ నుంచి పండగే

**తెలంగాణలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మార్చి 30న సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభిస్తారు. ఏప్రిల్ నుంచి రేషన్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి నెలకు ఆరు కేజీల సన్న బియ్యం అందిస్తారు.**

**జయభేరి, హైదరాబాద్ :**

రాష్ట్రంలో సన్న బియ్యం పంపిణీపై పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. మార్చి 30వ తేదీన హుజూర్ నగర్ పట్టణంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించనున్నట్లు తెలిపారు.

...మిగతాది 2 లో

# ఏపీలో కొత్త పింఛన్లు వచ్చేస్తున్నాయ్..



**జయభేరి, అమరావతి, మార్చి 23:**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పథకం మరో సరికొత్త రికార్డుకు సిద్ధమవుతుంది. కొత్తగా మరో 93 వేల మంది వితంతువులకు పింఛన్లు జారీ చేయనుంది. ఈ ఏడాది మే నెల నుంచి వీరందరికీ కొత్తగా పింఛన్లు ఇవ్వనున్నట్లు సెర్ప్ శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. ఈ మేరకు విజయనగరం జిల్లా గంట్యాడలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ

...మిగతాది 2 లో



# హైటెక్ సిటీలో హైలెవల్ అద్దెలు

2 లో

# స్థానిక ఎన్నికలు అప్పుడే

**జయభేరి, హైదరాబాద్ :**

**స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ తేదీలపై మరోసారి ప్రచారం మొదలైంది ఇన్నాళ్లు బీసీ రిజర్వేషన్, ఎస్సీ వర్గీకరణను పూర్తి చేయాలనే లక్ష్యంతో స్థానిక సంస్థల ఎన్నికలను తాత్కాలికంగా వాయిదా వేశారు.**

ఈ రెండింటికీ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం చట్టబద్ధత కల్పించింది. అసెంబ్లీలో బీసీ, ఎస్సీ వర్గీకరణ బిల్లులను ప్రవేశపెట్టి ఆమోదించారు. ఒకటి రెండు రోజుల్లో గవర్నర్సంతకం చేశాక గెజిట్ విడుదల కానుంది. రాష్ట్రంలోని అన్ని స్థానిక సంస్థల పాలకవర్గాల గడువు ఇప్పటికే ముగిసింది. దీంతో ఒక్కొక్క దానికి ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం పట్టుదలతో ఉంది. రాష్ట్రంలోని ఏ స్థానిక సంస్థలకూ పాలకవర్గాలు లేవు. వచ్చే ఏడాది జనవరి, ఫిబ్రవరిలో జీహెచ్ఎంసీకి సైతం ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. ఈ నేపథ్యంలో ఆ సమయం వరకు అన్ని స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది. అందుకే జూలైలో స్థానిక ఎన్నికలు నిర్వహించాలని ప్రాథమికంగా నిర్ణయించారు.

...మిగతాది 2 లో






# బీసీ రిజర్వేషన్ కు కేంద్రం మోకాలడ్డు

**జయభేరి, హైదరాబాద్, మార్చి 23:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ తీసుకున్న నిర్ణయంపై భారతీయ జనతా పార్టీవైఖరి వెల్లడించడంతో సమన్వయం లోపించింది. ఇతర వెనుకబడిన తరగతుల అభ్యున్నతి, సంక్షేమం విషయంలో మొదటి నుంచి సానుకూల దృక్పథంతో వ్యవహరిస్తున్న కమలదళం.. తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతించాలా.. లేక వ్యతిరేకించాలా.. ఈ రెండూ కాకుండా మధ్యేమార్గంగా తటస్థంగా ఉండాలా అన్న విషయంపై ఎలాంటి

...మిగతాది 2 లో

మొదటిపేజీ తరువాయి

## ఏప్రిల్ నుంచి పండగే..

ఈ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు ప్రకటించారు. తెలంగాణ రాష్ట్రంలో రేషన్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి వచ్చే ఏప్రిల్ నెల నుంచి నెలకు ఆరు కేజీల సన్న బియ్యం అందజేస్తామని మంత్రి ఉత్తమ్ వెల్లడించారు. ఈ పథకంతో రాష్ట్రంలోని సుమారు 84 శాతం మంది ప్రజలు లబ్ధి పొందుతారని స్పష్టం చేశారు. గతంలో రేషన్ ద్వారా అందజేసిన దొడ్డు బియ్యం (మోట బియ్యం) ప్రజలకు అంతగా నచ్చకపోవడంతో, దాన్ని అమ్మేసే పరిస్థితి ఏర్పడిందని ఆయన తెలిపారు. కానీ సన్న బియ్యం పంపిణీ ద్వారా ప్రజల ఆహార భద్రతను మెరుగుపరచాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు. ప్రజలు స్వచ్ఛమైన, నాణ్యమైన బియ్యాన్ని తినే అవకాశాన్ని కల్పించాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నామని మంత్రి అన్నారు. రాష్ట్రంలో పేద ప్రజలకు పోషకాహారం అందించేందుకు, వారి ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందని ఆయన తెలిపారు. నీటి, పౌర సరఫరాల శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహించడం తన అదృష్టంగా భావిస్తున్నానని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ప్రస్తుతం కృష్ణా నదీ జలాల్లో కొంత మేర నీటి కొరత నెలకొన్నా, అందుబాటులో ఉన్న నీటిని సమర్థవంతంగా వినియోగించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని చెప్పారు.

## ఏపీలో కొత్త పింఛన్లు వచ్చేస్తున్నాయ్..

పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. ఇంతకీ ఏం చెప్పారంటే.. రాష్ట్రంలో కొత్తగా దాదాపు 5 లక్షల మంది పింఛన్లకు అర్హులుగా గుర్తించామన్నారు. వారందరికీ త్వరలోనే మంజూరు చేస్తామని ఆయన అన్నారు. అలాగే ఉపాధి కల్పన, మహిళల స్వయం సాధికారత, మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా మండలాన్ని ఓ యూనిట్‌గా తీసుకుని విజన్ డాక్యుమెంట్‌ను రూపొందిస్తున్నామని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. మరోవైపు డ్రావ్వా సంఘాలను కూడా ఆర్థికంగా బలోపేతం చేయడానికి మండలానికి ఒక మహిళా భవనం నిర్మించి, దాన్ని శిక్షణ కేంద్రంగా తీర్చిదిద్దుతామని అన్నారు. పేదరిక నిర్మూలనకు దాతల సాయం తీసుకుంటున్నామన్నారు. అంటే నిరుపేద కుటుంబాలను ఆయా దాతలకు అప్పగించి, వారి ద్వారా మెరుగైన జీవన విధానం అందేలా చర్యలు తీసుకోనున్నట్లు పేర్కొన్నారు. తద్వారా పేదలకు మెరుగైన జీవన విధానం అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. కాగా ఇటీవల అసెంబ్లీలో పింఛన్లపై మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ 50 ఏళ్లు నిండినవారికి పింఛన్ పథకం అమలు చేస్తామని తెలిపారు. ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి ఈ మేరకు సమాధానం చెప్పారు. ఈ మేరకు బడ్జెట్‌లో కేటాయింపులు కూడా జరిపినట్లు తెలియజేశారు. ఒంటరి మహిళలు, డప్పు కళాకారులు, చేనేత కార్మికులు, ఆదివాసీ గిరిజనులు, సాంప్రదాయ చర్మకారులకు ఇప్పటికే పింఛన్లు ఇస్తున్నామని గుర్తు చేశారు.

## స్థానిక ఎన్నికలు అప్పుడే

మొదటి జెడ్పీటీసీ, ఎంపీటీసీ. ఆ తరువాత సర్పంచ్, అనంతరం మున్సిపల్ ఎన్నికలు నిర్వహించనున్నారు. ఇలా వరుసగా మూడు రకాల ఎన్నికలు జరగనున్నాయి.

**ప్రధాని మోడీకి వినతిపత్రం..**

బీసీ బిల్లుపై ప్రధానమంత్రి నరేంద్రమోడీని కలిసి వినతిపత్రం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ సందర్భంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌లు కల్పించాలని కోరనున్నారు. అన్ని రాజకీయ పార్టీలు కలిసి అసెంబ్లీలో తీర్మానం చేసినందున, ఆయాపార్టీల ప్రతినిధులు వినతి మేరకు బీసీ బిల్లులకు ఆమోదం వస్తుందనే అంచనాలో కాంగ్రెస్ అధినాయకత్వం ఉన్నట్లు తెలుస్తోంది. దీనిపై స్పష్టత రావడానికి మరికొంత సమయం పడుతుందని, అప్పటివరకు స్థానిక సంస్థల ఎన్నికల జోలికి వెళ్లవద్దని, కేంద్రానికి 2, 3 నెలల సమయం ఇచ్చాక.. అప్పటికీ కేంద్రం షెడ్యూల్ 9లో చేర్చకుంటే తదుపరి కార్యాచరణపై ఆలోచించాలని ప్రభుత్వ పెద్దలుత చూస్తున్నారు.

**ముగిసిన పాలకవర్గాలు:**

గ్రామ పంచాయతీలకు పాలకవర్గాలు లేక ఏడాది కావొస్తోంది. ఇక జెడ్పీ, మండల పరిషత్‌లకు 8 నెలలు కావొస్తుంది. మున్సిపాలిటీల పాలకవర్గాల గడువు ముగిసి రెండు నెలలు అయ్యింది. వీటితో పాటు సహకార సంఘాల పదవీకాలాన్ని 6 నెలల పాటు పొడగించారు. ఇవన్నీ పూర్తయిన తర్వాత సహకార సంఘాల ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది.

**బీసీ గణనతో మార్చిలో ఎన్నికలు మిస్.**

అనుకున్న షెడ్యూల్ ప్రకారం మార్చిలో ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. ఎన్నికల నిర్వహణకు అన్నిరకాల ఏర్పాట్లు జరిగాయి.కానీ, చివరి నిమిషంలో బీసీ గణనకు మరో సారి గడువు ఇవ్వడం, దానికి చట్టబద్ధత కల్పించడం కోసం ఎన్నికలు వాయిదా పడ్డాయి. ఇప్పుడు బీసీ బిల్లుపై కేంద్రం స్పష్టత, మరోవైపు వేసవిలో తాగు, సాగునీరు , విద్యుత్ సమస్యలు సహజంగానే ఉండే అవకాశం ఉన్నది. అందుకే జూన్మధ్య నుంచి ఎన్నికల రిజర్వేషన్అధికారిక ప్రక్రియను ప్రారంభించడంతో జులైలో ఎన్నికలు జరుగుతాయని పార్టీ నాయకులు చెబుతున్నారు. అప్పటికల్లా వర్షాలు కురుస్తాయని, విద్యుత్, సాగు, తాగు నీటి సమస్యలు తీరుతాయని పార్టీనాయకులు అంచనా వేస్తున్నారు. ఫలితంగా అధికార పార్టీకి అనుకూలమైన వాతావరణం ఏర్పడుతుందని భావిస్తున్నారు. ఇలా చేయడం వలన పార్టీకి సానుకూల ఫలితాలు వస్తాయని విశ్లేషిస్తున్నారు.

**నిధుల రావాలంటే ఎన్నికలు జరగాల్సిందే,**

స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకపోవడంతో కేంద్ర ప్రభుత్వం నిధుల విడుదలను నిలిపేసింది. మరోవైపు గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టాలంటే పాలకవర్గం ఆమోదం తప్పనిసరి. అత్యవసరమైన పనులు మినహా మిగిలిన పనులు చేయడానికి అవకాశం లేదు. ఇక కేంద్రం నుంచి రావాల్సిన నిధులు ఏడాదిగా నిలిచిపోయాయి. దీంతో స్థానిక సంస్థలు నిధుల కొరతతో ఇబ్బందులు పడుతున్నాయి. ప్రత్యేక అధికారులు 2 రకాల విధులు నిర్వహించడం కష్టంగా మారిందని టాక్. అదే సమయంలో రాజకీయంగా పార్టీ కోసం కష్టపడ్డ నాయకులకు గుర్తింపు ఇవ్వడానికి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించి వారికి అవకాశం కల్పించాలని అధికార పార్టీ చూస్తుంది. ఏ రిజర్వేషన్ కింద ఎవరిని బరిలో నిలబెట్టాలనే దానిపై ఇప్పటికే క్లారిటీ వచ్చినట్లు తెలిసింది. దీంతో ఎన్నికల బరిలో నిలవడానికి అధికార పార్టీ పూర్తిస్థాయి సన్నద్ధతో ఉన్నట్లు తెలుస్తోంది.

# తల్లితో ఎఫైర్ పెట్టుకుని కూతురికి కడుపు చేసిన బాబాయ్

తల్లిని వలలో వేసుకుని.. మైనర్ బాలికకు కడుపు చేసిన కామాంధుడు

**జయభేరి, మహబూబాబాద్:**

వరుసకు మరిదయ్యే వ్యక్తితో వివాహేతర సంబంధం కొనసాగించి.. సొంత కూతురిని ఆ దుర్మార్గుడి కామాగ్నికి బలి చేసిందో తల్లి. మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణ కేంద్రంలోని అమ్మ ఆస్పత్రిలో శనివారం అబార్షన్ కేసు విచారణలో దారుణాలు వెలుగు చూశాయి. నర్సింహులపేట మండలంలోని ఓ గ్రామానికి చెందిన దంపతులు విభేదాలతో కొన్నాళ్లుగా వేర్వేరుగా ఉంటున్నారు.. భార్య తన కూతురితో కలిసి భువనగిరి జిల్లా ఘట్కేసర్ ప్రాంతంలో నివాసముంటోంది. ఈ క్రమంలోనే ఆమెకు మరిది వరుసయ్యే రాము అనే వ్యక్తితో వివాహేతర సంబంధం ఏర్పడింది.. తల్లిని వలలో వేసుకున్న దుర్మార్గుడు ఈడుకొచ్చిన కూతురి కన్నేశాడు. తల్లి ప్రోద్బలంతో దుర్మార్గుడు పలుమార్లు అత్యాచారం చేయడంతో బాలిక గర్భం దాల్చింది. ఈ విషయం ఎవరికి చెప్పుకోవాలో తెలియక సదరు బాలిక కొద్దిరోజుల క్రితం అమ్మమ్మకు తెలిపింది. విషయం గుట్టు చప్పుడు కాకుండా తొర్రూరులోని అమ్మ ప్రైవేటు ఆస్పత్రిలో బాలికకు అబార్షన్ నిర్వహించారు. బాలికకు అబార్షన్ జరిగిన విషయం చైల్డ్ లైన్కు ఫిర్యాదులు అందడంతో అధికారులు విచారణ చేపట్టారు.

# హైటెక్ సిటీలో హైలెవల్ అద్దెలు

హైదరాబాద్ నగరంలోని ఫైనాన్సియల్ డిస్ట్రిక్ట్, కోకాపేట, హైటెక్ సిటీ ప్రాంతాల్లోని లగ్జరీ అపార్ట్‌మెంట్లు అత్యంత ఖరీదైన అద్దెలు వసూలు చేస్తున్నట్లు తెలుస్తోంది. మరి ఈ ప్రాంతాల్లోని అత్యంత ఖరీదైన కొన్ని అపార్ట్ మెంట్ల వివరాలు చూద్దాం..



**జయభేరి, హైదరాబాద్ మార్చి 23:**

నగరం వేగంగా అభివృద్ధి చెందుతోంది. సాధారణంగా దేశంలోని మెట్రో సిటీస్‌తో పోల్చితే.. హైదరాబాద్‌లో కాస్ట్ ఆఫ్ లివింగ్ కాస్త తక్కువే అని గతంలో చెప్పేవాళ్లు. కానీ.. ఇప్పుడున్న పరిస్థితుల్లో హైదరాబాద్‌లో లివింగ్ కూడా చాలా కాస్ట్లీగా మారిందనిపిస్తోంది. ఐటీ రంగం పుణ్యమా అని నగరంలోని కొన్ని ప్రాంతాలు యమా కాస్ట్లీగా మారాయి. సామాన్యుడికి ఊహలో కూడా అందనంత.. కనీసం ఊహించనంత ఖరీదుగా ఇండ్ల ధరలు ఉన్నాయి. ఇండ్లు కొనటం అంటుంచితే.. కనీసం రెంట్‌కి ఉండాలన్న లక్షలు చెల్లించాల్సిన పరిస్థితి. ఎందుకంటే.. ఆయా ప్రాంతాల్లో ఇండ్ల అద్దెనే రూ.4 నుంచి 5 లక్షలుంటుంది. ఇక విల్లాల అద్దెలైతే.. రూ.5 లక్షల పైమాటే. మరి హైదరాబాద్ నగరంలోని ఏఏ ప్రాంతాల్లో ఖరీదైన అద్దెలున్నాయో ఓ లుక్కేద్దాం పదండి..

హైదరాబాద్ మహానగరం విశ్వనగరంగా మార్పు చెందుతోంది. ప్రపంచంలోని నలుమూలల నుంచి పెద్ద పెద్ద కంపెనీలు హైదరాబాద్ నగరానికి వస్తున్నాయి. దేశంలోని అన్ని రాష్ట్రాల నుంచి ఉద్యోగులు నగరానికి వచ్చి ఉద్యోగాలు చేస్తున్నారు. విదేశీయులు కూడా హైదరాబాద్‌కు వచ్చి ఉద్యోగాలు చేస్తుండటం గమనార్హం. అందులోనూ ఐటీ రంగం రోజు రోజుకు అమాంతంగా పెరిగిపోతుండటంతో.. నగరం వేగంగా అభివృద్ధి చెందుతోంది. సాధారణంగా దేశంలోని మెట్రో సిటీస్‌తో పోల్చితే.. హైదరాబాద్‌లో కాస్ట్ ఆఫ్ లివింగ్ కాస్త తక్కువే అని గతంలో చెప్పేవాళ్లు. కానీ.. ఇప్పుడున్న పరిస్థితుల్లో హైదరాబాద్‌లో లివింగ్ కూడా చాలా కాస్ట్లీగా మారిందనిపిస్తోంది.ఐటీ రంగం పుణ్యమా అని నగరంలోని కొన్ని ప్రాంతాలు యమా కాస్ట్లీగా మారాయి. సామాన్యుడికి ఊహలో కూడా అందనంత.. కనీసం ఊహించనంత ఖరీదుగా ఇండ్ల ధరలు ఉన్నాయి.

ఇండ్లు కొనటం అంటుంచితే.. కనీసం రెంట్‌కి ఉండాలన్న లక్షలు చెల్లించాల్సిన పరిస్థితి. ఎందుకంటే.. ఆయా ప్రాంతాల్లో ఇండ్ల అద్దెనే రూ.4 నుంచి 5 లక్షలుంటుంది. ఇక విల్లాల అద్దెలైతే.. రూ.5 లక్షల పైమాటే. మరి హైదరాబాద్ నగరంలోని ఏఏ ప్రాంతాల్లో ఖరీదైన అద్దెలున్నాయో ఓ లుక్కేద్దాం పదండి..!హైదరాబాద్ నగరంలోని ఫైనాన్సియల్ డిస్ట్రిక్ట్, కోకాపేట, హైటెక్ సిటీ ప్రాంతాల్లోని లగ్జరీ అపార్ట్‌మెంట్లు అత్యంత ఖరీదైన అద్దెలు వసూలు చేస్తున్నట్టు తెలుస్తోంది. మరి ఈ ప్రాంతాల్లోని అత్యంత ఖరీదైన కొన్ని అపార్ట్ మెంట్ల వివరాలు చూద్దాం..

1. జయభేరి ది పీక్, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్
   అద్దె: రూ.4 4.5 లక్షలు/నెలకు
   నర్సింగిలో ఉన్న ఈ ప్రాజెక్ట్ అత్యాధునిక సౌకర్యాలతో రూపొందించబడింది. క్లబ్ హౌస్, ల్యాండ్‌స్కేప్డ్ గార్డెన్స్, రూఫ్‌టాప్ స్విమ్మింగ్ పూల్ లాంటి సదుపాయాలు అందుబాటులో ఉంటాయి.
2. ఫార్చ్యూన్ సోంటాలియా స్కై విల్లాస్, కోకాపేట
   అద్దె: రూ.3.54.5 లక్షలు/నెలకు 6,3337,333 చదరపు అడుగుల 4BHK స్కై విల్లాలు అందుబాటులో ఉన్నాయి. గండిపేట్ చెరువు అందాలను ఆస్వాదించేందుకు ఇది బెస్ట్ ప్రాపర్టీ.
3. మై హోం భూజా, హైటెక్ సిటీ
   అద్దె: గరిష్ఠంగా రూ. 3.2 లక్షలు/నెల
   హైటెక్ సిటీలోని ఈ అపార్ట్‌మెంట్ 3, 4, 5BHK అపార్ట్‌మెంట్లతో లగ్జరీ లివింగ్ అనుభూతిని అందిస్తుంది. స్కై లాంజ్, స్విమ్మింగ్ పూల్, స్పా లాంటి ఫీచర్లు ఉన్నాయి.

**ఇక.. అపార్ట్‌మెంట్ల సంగతి అంటుంచితే.. లగ్జరీ విల్లాల అద్దెలు వింటేనే షాక్ కొడుతుంది. మరి లగ్జరీ విల్లాల అద్దెలు ఎలా ఉన్నాయో చూద్దాం..**

1. జయభేరి టెంపుల్ ట్రీ, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్
   అద్దె: రూ.55.8 లక్షలు/నెల
   లగ్జరీ విల్లాలు, ఆధునిక డిజైన్, ఆకర్షణీయమైన గ్రీన్ ల్యాండ్‌స్కేప్‌తో ఈ ప్రాజెక్ట్ ప్రత్యేకమైంది.
2. ఆదిత్య కాసా గ్రాండ్, గండిపేట
   అద్దె: రూ.4.5 లక్షల పైమాటే
   4, 5BHK విల్లాలు, స్పేషియస్ ఇంటీరియర్స్, ప్రీమియం సౌకర్యాలతో టాప్ లగ్జరీ విల్లాల్లో ఇదీ ఒకటి.
3. మై హోం అంకుర్, తెల్లాపూర్
   అద్దె: రూ.3.54.5 లక్షలు/నెలకు
   తెల్లాపూర్‌లో 4BHK విల్లాలు, ఆధునిక సౌకర్యాలు, హైఎండ్ లివింగ్ అనుభూతితో ప్రత్యేకమైన ప్రాజెక్ట్ ఇది.

కేవలం ఇవే కాకుండా..నగరంలోని ఆయా ప్రాంతాల్లో వెలిసిన ఆకాశాన్ని తాకే టవర్లలో ఇల్లు కొనటమే కాదు అద్దెకు ఉండటం కూడా చాలా ఖరీదుగా మారింది. లక్షల్లోనే అద్దె చెల్లించాల్సిన పరిస్థితి ఉంది.

# బీసీ రిజర్వేషన్ కు కేంద్రం మోకాలడ్డు



స్పష్టత లేకుండానే అసెంబ్లీలో తీర్మానాన్ని బీజేపీ ఎమ్మెల్యేలు సమర్థించారు. కానీ ఆ తర్వాతే అసలు కథ మొదలైంది.బీఆర్ఎస్ హయాంలో నాడు అలా..! బీసీ రిజర్వేషన్ల విషయంలో భారత రాష్ట్ర సమితి అధికారంలో ఉన్నప్పుడు ముస్లిం మైనారిటీలను బీసీల జాబితాలో చేర్చడాన్ని బీజేపీ నేతలు తీవ్రంగా వ్యతిరేకించారు. జాతీయ నాయకత్వం సైతం తాము అధికారంలోకి వస్తే ముస్లిం రిజర్వేషన్లను రద్దు చేస్తామంటూ ఆ పార్టీ అగ్రనేతల్లో ఒకరైన అమిత్ షా స్వయంగా ప్రకటించారు. మతం ఆధారంగా రిజర్వేషన్లు కల్పించడం రాజ్యాంగ విరుద్ధమని ఆ పార్టీ నేతలు అనేక సందర్భాల్లో వ్యాఖ్యానించారు. ముస్లింలను బీసీల్లో చేర్చడం ద్వారా బీసీలకు దక్కాల్సిన ప్రయోజనాలకు విఘాతం కల్గిస్తున్నారని దుయ్యబట్టారు. బీసీలకు జరిగే ఈ అన్యాయాన్ని తాము సహించబోమంటూ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. బీసీ జాబితాలో ముస్లింలను తొలగించి ప్రతిపాదనలు పంపిస్తే వాటికి కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలుపుతుందని బీజేపీ నేతలు అప్పట్లో ప్రకటించారు. అయితే ముస్లిం రిజర్వేషన్ల విషయంలో నాడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భిన్న వైఖరి అవలంబించడంతో నాటి బీఆర్ఎస్ సర్కారు కేంద్రానికి పంపించిన రిజర్వేషన్ల పెంపు ప్రతిపాదన అటకెక్కిందితెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత కుల గణన జరిపి, బీసీ కులాల లెక్కలను రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. అందులో ముస్లిం జనాభాలో దాదాపు 80% మందిని బీసీలుగా చూపించడంతో బీజేపీ నేతలు మరోసారి అగ్గిమీద గుగ్గిలమయ్యారు. గతంలో బీఆర్ఎస్, మళ్లీ ఇప్పుడు కాంగ్రెస్ కూడా మైనారిటీల మెప్పు కోసం బీసీలకు అన్యాయం చేస్తున్నాయంటూ బండి సంజయ్ వంటి నేతలు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. అయినా సరే రాష్ట్ర ప్రభుత్వం కులగణనతో సరిపెట్టకుండా, ఆ గణాంకాలను ఆధారంగా చేసుకుని బీసీ రిజర్వేషన్ల శాతాన్ని 2829 శాతం నుంచి 42 శాతానికి పెంచుతూ రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం సైతం చేసింది. విద్య, ఉద్యోగాలతో పాటు స్థానిక సంస్థల్లోనూ ఈ రిజర్వేషన్ల పెంపు అమలవుతుందని, ఇదొక విప్లవాత్మక నిర్ణయమని ఆ పార్టీ నేతలు ఎక్కడికక్కడ సంబరాలు చేసుకుంటున్నారు. అగ్రవర్ణాలకు చెందిన నేతలైన రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి బీసీల కోసం ఇంత చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంటే, తాను బీసీని అని చెప్పుకునే ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ రిజర్వేషన్ల పెంపును పార్లమెంటులో ఆమోదించి రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో పెట్టాలని కాంగ్రెస్ ఎంపీలు డిమాండ్ చేస్తున్నారు.భారతీయ జనతా పార్టీ రాజకీయంగా మాత్రమే కాదు.. విధానపరంగానూ ముస్లింలకు రిజర్వేషన్లు కల్పించడాన్ని మొదటి నుంచి వ్యతిరేకిస్తోంది. 'మతం' ఆధారంగా రిజర్వేషన్లు కల్పించడం రాజ్యాంగ విరుద్ధమని ఆ పార్టీ వాదన.

రిజర్వేషన్లు సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ అసమానతల ఆధారంగా కల్పించారని, సామాజిక అసమానతలకు 'కుల వివక్ష' ఒక కారణమని విశ్లేషిస్తున్నారు. సాంకేతికంగా 'కులం' అన్నదే లేని మతంలో కుల ఆధారిత రిజర్వేషన్లు ఎలా ఇస్తారన్నది కమలదళం నేతల ప్రశ్న. ముస్లింలలో ఆర్థికంగా, విద్య, ఉద్యోగ రంగాల్లో వెనుకబాటు ఉన్నప్పటికీ.. కుల వివక్ష, సామాజిక అసమానతలు ఉండవని.. అలాంటప్పుడు "కులం" ఆధారంగా రిజర్వేషన్లు ఇవ్వడం కుదరదన్నది వారి వాదన. రిజర్వేషన్ల ఫలాలు అందుకోలేని అగ్రవర్ణాల కోసం "ఎకనమికల్లీ వీకర్ సెక్షన్ పేరుతో ఆర్థికంగా వెనుకబడిన అగ్రవర్ణాలు, రిజర్వేషన్ ఫలాలు అందుకోలేకపోతున్న వర్గాలకు 10 శాతం రిజర్వేషన్లను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సారథ్యంలోని తమ ప్రభుత్వమే ఇచ్చిందని బీజేపీ నేతలు గుర్తుచేస్తున్నారు. కానీ మైనారిటీ ఓట్ల మెప్పు కోసం ఆ వర్గాలకు చెందినవారిని బీసీల జాబితాలో చేర్చి బీఆర్ఎస్, కాంగ్రెస్ వంటి రాజకీయ పార్టీలు బీసీలకు నిజానికి మేలు కంటే కీడే ఎక్కువ చేస్తున్నాయన్నది కమలదళం నేతల వాదన.రాష్ట్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల పెంపు తీర్మానం విషయంలో బీజేపీ ఎమ్మెల్యేలు వ్యవహరించిన తీరుపై ఆ పార్టీ అగ్రనాయకత్వం అసహనం వ్యక్తం చేసింది. పార్టీ వైఖరి ఏంటో తెలుసుకోకుండా సొంత నిర్ణయాలు తీసుకోవడం తగదని కాస్త గట్టిగా క్లాస్ పీకినట్టు తెలిసింది. కొత్తగా ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికలతో పాటు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపొందిన మల్క కొమురయ్య, అంజి రెడ్డిలను గురువారం ఢిల్లీలో బీజేపీ అగ్రనాయకత్వం దగ్గరకు రాష్ట్ర ముఖ్య నేతలు తీసుకెళ్లారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయాధ్యక్షులు అమిత్ షాను నేతలు కలిశారు. ఈ సందర్భంగా బీసీ రిజర్వేషన్ల అంశం చర్చకు రాగా.. "బీసీ రిజర్వేషన్లకు బీజేపీ ఎప్పుడూ వ్యతిరేకం కాదని, కానీ ఆ పేరుతో ముస్లింలకు రిజర్వేషన్లు కల్పించడాన్ని మాత్రం అడ్డుకోవాల్సిందే" అని అమిత్ షా స్పష్టం చేశారు. ఈ విషయాన్ని నేతలు బయటికొచ్చిన తర్వాత మీడియాకు వెల్లడించారు.అమిత్ షా స్పందన, బండి సంజయ్ వంటి నేతలు ముందు నుంచీ చేస్తున్న ప్రకటనలను బట్టి చూస్తుంటే.. తెలంగాణ ప్రభుత్వం తీర్మానించిన 42 శాతం బీసీ రిజర్వేషన్లను కేంద్ర ప్రభుత్వం యథాతథంగా ఆమోదించే ప్రసక్తే లేదని అర్థమవుతోంది. ముస్లింలను బీసీ జాబితా నుంచి తొలగిస్తే తప్ప ఈ తీర్మానానికి సైతం మోక్షం లభించే అవకాశం కనిపించడం లేదు..!

# సమ్మర్ గ్రీన్ రిసార్ట్ లో పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

- 20 సంవత్సరాల తర్వాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు
- ఉపాధ్యాయులకు ఘన సన్మానం

**జయభేరి, మర్చి 23:**

ఆనాటి చిలిపి ఆటలు, పాటలు గుర్తు చేసుకుంటూ పూర్వ విద్యార్థులు ఒక చోట చేరి సందడి చేశారు. ఈ అపూర్వ సమ్మేళనానికి తూంకుంట పరిధి లోని సమ్మర్ గ్రీన్ రిసార్ట్ వేదిక అయింది. శామీర్ పేట మండల పరిధిలోని అలియాబాద్ గ్రామంలో గల ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుకున్న 2004 05 పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు.



ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులతో పాటు ఆనాడు పాఠాలు బోధించిన అధ్యాపక బృందం పాల్గొన్నారు. అనంతరం పూర్వ విద్యార్థులు అందరూ కలిసి ఉపాధ్యాయులను పూలమాలలు, మెమోంటో, శాలువాలతో ఘనంగా సత్కరించారు. భావి తరాల భవిష్యత్ కోసం బాటలు వేస్తూ ఎంతో మందిని ఉన్నత శిఖరాలకు చేరుకునేలా ప్రోత్సహించిన అధ్యాపక బృందాన్ని గౌరవించి ఘన సన్మానం చేశారు. ఉపాధ్యాయులు తమకు పాఠాలు బోధించి, వారు చూపిన బాటలో పయనించి తాము ఇప్పుడు ఈ స్థితిలో ఉన్నామని పలువురు విద్యార్థులు పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి ఒక గొప్ప స్థానంలో చూడాలన్నదే అటు తల్లిదండ్రులు, ఇటు ఉపాధ్యాయుల కల అని వారన్నారు. అయితే వారి బంగారు భవిష్యత్తును తీర్చి దిద్దడం కోసం ఒక్కోసారి ఉపాధ్యాయులు కఠినంగా వ్యవహరించాల్సి వస్తుందని ఆనాటి అధ్యాపకులు తమ మనసులోని మాటలను విద్యార్థులకు వివరించారు. అయితే ప్రస్తుతం విద్యార్థులందరినీ చూస్తుంటే ఎంతో గర్వంగా ఉందని పలువురు సంతోషం వ్యక్తంచేశారు. కాగా ప్రతి సంవత్సరం కూడా ఏదో ఒక సందర్భంలో కలుసుకోవాలని పూర్వ విద్యార్థులంత కూడా నిర్ణయం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రాధోపాధ్యాయులు కృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు విజయ్ కుమార్, వెంకటేశ్వర్లు, ప్రసన్న లక్ష్మి, ప్రసన్న దేవి, లాలయ్య, సత్యనారాయణ, మల్లేష్, ఉదయ్ కుమార్, విజయలక్ష్మి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.







## దేవాదుల పంప్ హౌస్ ను సందర్శించనున్న బీఆర్ఎస్ బృందం

**జయభేరి, హసన్ పర్తి, మార్చి 23:**

సోమవారం ఉదయం 9 గంటలకు దేవన్నపేట వద్ద దేవాదుల పంప్ హౌస్ ను మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ముఖ్యఅతిథిగా ఉమ్మడి జిల్లా మాజీ ఎమ్మెల్యేలు, బిఅర్ఎస్ పార్టీ ఆది నాయకత్వం కలిసి సందర్శించడం జరుగుతుంది. కావున బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరని బిఅర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బండి రజనీ ఒక ప్రకటనలో కోరారు.

## నాల్గవ రోజుకు చేరుకున్న మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి పోరుబాట పాదయాత్ర

- మంత్రి పొన్నం ప్రభాకర్ తో పాటు పలువురు ప్రముఖుల మద్దతు



**జయభేరి, గజ్వేల్, మర్చి 23 :**

అసెంబ్లీకి రాని, ప్రజలకు అందుబాటులో లేకుండా జీత భత్యాలు పొందుతున్న మాజీ సీఎం కేసీఆర్ ను భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఆంక్షా రెడ్డి చేపట్టిన పోరుబాట పాదయాత్ర ఆదివారంతో నాలుగో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్లు కల్వ సుజాత, వెన్నెల గద్దర్, మాజీ కార్పొరేషన్ చైర్మన్లు భూం రెడ్డి, ఎలక్షన్ రెడ్డి, మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వజ్రేష్ యాదవ్, పిసిసి ప్రతినిధి హరివర్ధన్ రెడ్డి తదితరులు పాదయాత్రకు సంఘీభావం ప్రకటించి మాట్లాడారు. తన హయాంలో జరిగిన అవినీతి, అక్రమాలపై నిలదీస్తారనే భయంతో కేసిఆర్ అసెంబ్లీకి రావడం లేదని వారు ఎద్దేవా చేశారు. గజ్వేల్ ప్రజలు నమ్మి ఓటేస్తే నిరంతరం వారికి అందుబాటులో ఉండాల్సిన అవసరం ఉందని హితవు పలికారు. కాగా ప్రజా సమస్యలు పరిష్కరించకుండా ఫాంహౌజ్ కే పరిమితమైన కెసిఆర్ ను గవర్నర్ బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం రాజ్ భవన్ వద్ద ఆయనకు వినతిపత్రం అందించనున్నట్లు మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి స్పష్టం చేశారు.

# యువత మాదక ద్రవ్యాలకు, ఆన్లైన్ బెట్టింగ్ కు బానిస కావొద్దు

- మానవ జీవితాలను చిన్నాభిన్నం చేస్తున్న మాదక ద్రవ్యాలు, ఆన్లైన్ బెట్టింగ్
- దక్షణాది రాష్ట్రాల మానసిక వైద్యుల సంఘం అధ్యక్షులు డాక్టర్ ఉమాశంకర్

**జయభేరి, ములుగు, మర్చి 23 :**




మానవ జీవితాలను మాదకద్రవ్యాలు, ఆన్లైన్ బెట్టింగ్ చిన్నాభిన్నం చేస్తున్నట్లు దక్షిణాది రాష్ట్రాల మానసిక వైద్యుల సంఘం అధ్యక్షులు డాక్టర్ ఉమాశంకర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం సిద్దిపేట జిల్లా లక్ష్మక్కపల్లి ఆర్విఎం మెడికల్ కళాశాల వద్ద మానసిక వైద్యుల సంఘం, తెలంగాణ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించగా, రాష్ట్ర శాఖ అధ్యక్షులు అశోక్ చందాని అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదకద్రవ్యాలకు బానిసై యువత పక్కదారి పడుతుండడం దురదృష్టకరం కాగా, ప్రాథమిక స్థాయి నుండే అవగాహన కలిగిస్తూ వాటి బారిన పడకుండా చూసే బాధ్యత ప్రభుత్వాలపై ఉందని అన్నారు. ఇందుకోసం కఠిన చట్టాలు రూపొందించాల్సిన అవసరం ఉండడంతో పాటు జరిగే నష్టాన్ని ప్రతి ఒక్కరిలో అవగాహన కల్పించాలని కోరారు. శిక్షణ పొందుతున్న మానసిక వైద్యులు అప్రమత్తంగా ఉంటూ ఈ అంశాలపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ముఖ్యంగా వైద్య వృత్తిలో నూతన చికిత్స విధానాలు ఉత్తేజపరుస్తాయని, అయితే గత మూడేళ్లుగా ఉత్తమ రాష్ట్ర శాఖగా గుర్తింపు పొందడం మంచి పరిణామని స్పష్టం చేశారు. యువ మానసిక వైద్యుల సంఘాన్ని మరింత బలోపేతం చేస్తూ గ్రామీణ ప్రాంతాలలో సేవలందించేందుకు తోడ్పాటు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం మానసిక వైద్యులకు విద్య అవగాహన, వృత్తి నైపుణ్యానికి గొప్ప వేదికగా నిలుస్తుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ డాక్టర్ యాకయ్య, ఒరిస్సా రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ స్మాట్ కర్, ప్రముఖ మానసిక డిపుణులు డాక్టర్ ఎర్ర శ్రీధర్, డాక్టర్ జార్జి రెడ్డి, డాక్టర్ ఆకుల విశాల్, డాక్టర్ పోరండ్ల కిషన్, డాక్టర్ మన్మోహన్ రాజ్, డాక్టర్ రాజేందర్, డాక్టర్ నారాయణరావు, డాక్టర్ అనిత, డాక్టర్ ఫణికాంత్, డాక్టర్ శరణ్య, కళాశాల సీఈఓ దేవరకొండ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# వడ్డెర కులాన్ని బీసీ నుండి తీసి ఎస్టీ జాబితాలో చేర్చాలి

**జయభేరి, దేవరకొండ :**



రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీ యొక్క సహచర బృందం మంత్రులు ఎమ్మెల్యేలు కార్పొరేషన్ చైర్మన్లు రాష్ట్రంలో ఉన్న వివిధ హోదాలలో ఉన్న నాయకులు ఒక్కసారి మా వడ్డెర స్థితిగతులు ఆలోచించి మమ్మల్ని జాబితాలో చేర్చండి వడ్డెర కులం కేవలం ఒకటే వృత్తి వీళ్ళకి పెద్ద పెద్ద బండ రాళ్లు కొట్టుకుంటూ కంకర కొట్టుకుంటూ భగ్గుమనే సూర్యుని ఎండలలో భార్య పిల్లలు విటమిన్ ఆధారపడి బతుకుతున్నారు. కానీ ఇప్పుడు యంత్రాలు వచ్చాయి ఆ యంత్రాలతోటే అన్ని పనులు పూర్తి చేస్తున్నాయి దీనివల్ల మా వడ్డీలకు కూడా దీనమైన పరిస్థితిలో బ్రతుకుతున్నాం. అది రాష్ట్ర ప్రభుత్వానికి తెలుసు అయినా మాపై అయినా మా పై అయినా మా అయినా మా పై యజమానికి కనికరం చూపించడు అని లేదు వడ్డెర కులం వారు నూటికి 60 శాతం సొంతం ఇల్లు లేక అడవులలో గుడిసెలు వేసుకొని జీవనం సాగిస్తున్నారు. కాబట్టి మా వడ్డెర కులాన్ని అర్థం చేసుకొని పెద్ద మనసుతో మమ్మల్ని హిస్టరీ జాబితాలో చేర్చండి మా పిల్లల భవిష్యత్తు కోసం గజ ప్రభుత్వాలు చాలా హామీలు ఇచ్చారు మేము అధికారంలోకి వస్తే అన్ని రకాలుగా మాది బాధ్యత అన్నారు. నమ్మినాము మోసం చేశారు. దయచేసి ముఖ్యమంత్రి మీకు అన్ని తెలుసు మా వడ్డెర కులాన్ని ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో వడ్డెర కులాన్ని ఎస్టీ జాబితాలో చేర్చాలని తీర్మానం చేసి పార్లమెంటు పంపండి కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి మన గౌరవ ముఖ్యమంత్రి ఈ తీర్మానం చేసి పంపినారు. మాకు నమ్మకం కలుగుతుంది మా జీవితాలు బాగుపడతాయి మా పిల్లలకు ఉద్యోగాలు వస్తాయి ఇవన్నీ అర్థం చేసుకొని పెద్దమనిషితో చేస్తారని ఆశిస్తూ మిమ్మల్ని వేడుకుంటున్నాం. మా దేవరకొండ ముద్దుబిడ్డ ఎమ్మెల్యే బాలునాయక్ దేవరకొండ నియోజకవర్గంలో ఉన్న వడ్డెర కులస్తుల అందరి గురించి 100కు 100% మన జీవితాలు వాళ్ళు ఎలా బ్రతుకుతున్నారు వారికి పోటీ అవగాహన ఉంది. కాబట్టి జరుగుతున్న అసెంబ్లీ సమావేశంలో వడ్డెర కులాన్ని ఎస్టీలో చేర్చాలి అని మీ యొక్క వాయిస్ మాట్లాడుతారని మాకు న్యాయం చేస్తారని మనస్ఫూర్తిగా కోరుకుంటూ మీ మీద నమకంతో వడ్డెర కులస్తులు మన ఎన్నికల్లో మీ వెంటే ఉన్నాం. ఇప్పుడు మీ వెంటే ఉంటాం ఇట్లు దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షులు ఇరగ దిండ్ల కృష్ణ విజ్ఞప్తి చేస్తున్నాను అలాగే తెలంగాణ ఆల్ డిపార్ట్మెంట్ ఇంజనీరింగ్ వారి పీల్చే టెండర్లలో వడ్డెర కులానికి రావలసిన రాయితీ రావటం లేదు జీవో నెంబర్ 59 జీవో నెంబర్ 29 ప్రకారంగా వడ్డెర లేబర్ కాంట్రాక్ట్ కోఆపరేటివ్ సొసైటీ కాంట్రాక్టర్లకు రిజర్వేషన్ వర్కులు పెట్టడం లేదు వడ్డెర సొసైటీ వాళ్లకు 20 లక్షల వరకు వన్ పర్సెంట్ ఈఎండి అవసరం లేదు అని జీవో ఉంది ఆ జీవో డిపార్ట్మెంట్ పాటించడం లేదు అలాగే వడ్డెర వాళ్లు కాంట్రాక్ట్ సర్టిఫికెట్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలనుకుంటే క్లాస్ v క్లాస్ 2 క్లాస్ 3 క్లాస్ 1 ఎటువంటి బ్యాంకు సాల్వెన్సీ అవసరం లేదు గవర్నమెంట్ జీవోలు ఉన్నాయి అందరికి తెలుసు అయినా కొన్ని డిపార్ట్మెంట్ వాళ్లు కావాలని వడ్డెర లేబర్ కాంట్రాక్టు కోఆపరేటివ్ సొసైటీ వాళ్లని సాల్వెన్సీ సర్టిఫికెట్ ఉండాలి లేకపోతే రిజెక్టివ్ చేస్తున్నారు అంటే గవర్నమెంట్ ఇచ్చిన జీవోలను లెక్కచేయడం లేదు ఇలా ఎన్నో డిపార్ట్మెంట్లో జరిగినాయి నేనే స్వయంగా పోయి సార్ వడ్డెర ఎస్సీ ఎస్టీ వాళ్లకి మాకు ఎలాంటి బ్యాంక్ అవసరం లేకుండా రిజిస్ట్రేషన్ చేయవచ్చు మా యొక్క వెనుకబడిన కులాలను అర్థం చేసుకొని రిజర్వేషన్ వర్కులు పెట్టండి అని తెలంగాణ రాష్ట్ర అన్ని డిపార్ట్మెంట్ ఇంజనీరింగ్ వాళ్లకు విజ్ఞప్తి చేస్తున్నాం ఇలా కానీ వెడల మీరు ఇలాగనే అడుగుతే కోర్టు ద్వారా వడ్డెర ఎస్సీ ఎస్టీ తేల్చుకుంటాం అని అన్నారు.



## నివాళులు అర్పించిన నాయకులు

**జయభేరి, పరకాల, మార్చి 23:**

పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దావు పరమేశ్వర్ తండ్రి బొంబాయి (దావు) ఆగయ్య తెల్లవారుజామున పరమపదించినారు. వారి భౌతికయన్ని సందర్శించి శ్రద్ధాంజలి ఘటించి, పూలమాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి సానుభూతి తెలియపరచిన కాంగ్రెస్ పార్టీ పరకాల పట్టణ సమన్వయ కమిటీ సభ్యులు దుబాసి వెంకటస్వామి, కాంగ్రెస్ నాయకులు పసుల రమేష్, ఎస్సీ సెల్ అధ్యక్షులు బొమ్మకంటి చంద్రమౌళి, బొచ్చు మోహన్, బొచ్చు జెమిని, శనిగరపు నవీన్, గొర్రె రాజు, పంచగిరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మజీద్ కమిటీ తో ఇఫ్తార్ విందు పై సమీక్ష

- ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి



**జయభేరి, పరకాల, మార్చి 23:**

ఆదివారం పరకాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు పరకాల మజీద్ కమిటీ సభ్యులు, ముస్లిం సోదరులతో రంజాన్ పండుగ సందర్భంగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సమావేశాన్ని నిర్వహించారు. ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేయబోయే ఇఫ్తార్ విందు పై సమీక్షించారు. రంజాన్ మాసంలో ముస్లింలు ఆచరించే కఠోర ఉపవాసం,దైవ ప్రార్థనలు ఆధ్మాత్మికతను, క్రమశిక్షణను పెంపొందిస్తాయన్నారు. లౌకికవాదం, మత సామరస్య పరిరక్షణలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిస్తోందన్నారు. ముస్లిం మైనార్టీల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందన్నారు. ముస్లిం సోదరులు రంజాన్ వేడుకలను సంతోషంగా జరుపుకోవాలని కోరారు.

## జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అభియాన్ ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి



**జయభేరి, పరకాల, మార్చి 23:**

ఆదివారం హనుమకొండ లోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ జిల్లా ప్రిపరేషన్ మీటింగ్ కార్యక్రమంలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ అనే కార్యక్రమాన్ని పరకాల నియోజకవర్గ వ్యాప్తంగా క్షేత్రస్థాయిలో అమలు చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులకు పిలుపునిచ్చారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో పాదయాత్రలు చేసే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని, ఈ కార్యక్రమంలో కలిసి కట్టుగా విచ్చేసి కార్యాచరణలో భాగస్వామ్యం కావాలని అన్నారు. అనంతరం "జై బాపు, జై భీమ్, Saab సంవిధాన్" పీఠికను కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి ప్రతిజ్ఞ చేశారు.

## నగరేశ్వర స్వామి ఆలయ నూతన కమిటీ ఎన్నిక

- బ్రాహ్మణ పరిషత్ అభ్యున్నతికి తోడ్పాటు అందిస్తా - ఉపేందర్ రావు శర్మ



**జయభేరి, మర్చి 23:**

జగన్ గూడలోని నగరేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా రుద్రాభిషేకం నిర్వహించారు. అనంతరం వైష్ణవి బ్రాహ్మణ అభ్యుదయ పరిషత్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా లక్ష్మాపూర్ గ్రామానికి చెందిన నందగిరి ఉపేందర్ రావు శర్మను నూతన అధ్యక్షునిగా ఎన్నుకున్నారు. అదేవిధంగా ప్రధాన కార్యదర్శిగా ఉపేందర్ రావు శర్మ, ఉపాధ్యక్షులుగా పారునంది దిలీప్ శర్మ, , సహాయ కార్యదర్శిగా రాజనాల శ్రీధర్ శర్మ, కోశాధికారిగా గణపతి శివకుమార్ శర్మ, కార్యవర్గ సభ్యులుగా గట్టు మృత్యుంజయ శర్మ, త్రిగుళ్ళ సంతోష్ శర్మ, గడియారం రామకృష్ణ శర్మ, రామరాజు శ్రీకాంత్ శర్మ, వేదాటి ఫణి కుమార్ శర్మ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కాగా బ్రాహ్మణ పరిషత్ సభ్యులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ పరిషత్ అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేస్తానని నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు ఉపేందర్ శర్మ వెల్లడించారు.

ప్రభాత జయభేరి

# మతోన్మాద కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలి

- ప్రజా సంఘాల ఆధ్వర్యంలో స్వాతంత్ర సమరయోధుడు అమరుడు భగత్ సింగ్ వర్ధంతి
- సిఐటియు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య



**జయభేరి, గజ్వేల్, మర్చి 23 :**

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న మతోన్మాద కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా భగత్ సింగ్ స్పూర్తితో ఉద్యమించాలని సిఐటియు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య పిలుపునిచ్చారు. సిఐటియు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రజాసంఘాల కార్యాలయంలో స్వాతంత్ర సమరయోధులు అమర జీవి భగత్ సింగ్ 94వ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భగత్ సింగ్ ఎనిమిదేళ్ల ప్రాయంలోనే బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాడాలని నిర్ణయించుకున్నాడని అన్నారు. సైమన్ కమిషన్ రాకకు వ్యతిరేకంగా జరిగిన ఆందోళనలో లాలా లజపతిరాయ్ పై జరిగిన దాడి దగ్గర నుండి చూసిన భగత్ సింగ్ విప్లవ పంతాలో మార్గం ఎంచుకున్నాడని అన్నారు. 1917లో రష్యాలో వచ్చిన కార్మిక వర్గ ప్రభుత్వం ప్రజా అనుకూల నిర్ణయాలు తీసుకోవడం ఫలితంగా దేశంలో సమ సమాజం రావాలని కోరుకున్నాడని అన్నారు. హిందుస్థాన్ సోషలిస్ట్ ఆర్మీ, నవ జీవాన్ సభ అనేక సంఘాలను ఏర్పాటు యువతను సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటంలోకి భాగస్వామ్యం చేశారని అన్నారు బ్రిటిష్ వారు అనేక చిత్రహింసలకు గురిచేసిన లొంగిపోకుండా దేశ స్వతంత్ర కోసం 23 ఏళ్ల వయసులోనే ఉరి కంభం ఎక్కారని అన్నారు భగత్ సింగ్, రాజు గురు, సుఖదేవు కలిసి అనేక ప్రాంతాలు మతాలు వేరైనా దేశం కోసం త్యాగాలు చేశారని బ్రిటిష్ వారు ఉరి తీస్తారనిముందు తెలిసినా మొక్కవోని దీక్షతో పోరాటం నిర్వహించారని అన్నారు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అమెరికా తో కలిసిపోయి దేశ ప్రయోజనాలు తాకట్టు పెట్టడం జరుగుతుందని అన్నారు అమెరికాలోని భారత ప్రజలను ఇండియా తీసుకురావడానికి కూడా కనీస చర్యలు చేపట్టలేదని ఇతర దేశాలు అమెరికాపై పన్నులు విధిస్తుంటే భారతదేశం మాత్రం అమెరికా వేస్తున్న పన్నులను భరించి తిరిగి వేయడంలో వెనుకాడుతుందని అన్నారు. భారత టెలికాం రంగాన్ని అమెరికా కు చెందిన ఎలాన్ మాస్క్ సంస్థకు తాకట్టు పెడుతుందని అన్నారు భిన్నత్వం లో ఏకత్వం ఉన్న భారతదేశాన్ని ప్రజా సమస్యలు పక్కకు జరిపి ప్రజల మధ్య చీలిక తీసుకొస్తుందని విమర్శించారు భారత ప్రజలందరి పైన పన్నుల భారం విధించడం జరిగిందని, వేతనాలు పెంచడం లేదని, కార్పొరేట్ సంస్థలకు లక్షల కోట్ల రాయితీలు ఇస్తుందని విమర్శించారు. విద్యారంగంలో నూతన విద్యా విధానం తీసుకుని వచ్చి పేద విద్యార్థులను చదువుకు దూరం చేయడంతో పాటు, అశాస్త్రీ భావజాలను పెంపొందించడం జరుగుతుందని అన్నారు. ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు రంగారెడ్డి, కృష్ణమూర్తి, ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి ప్రవీణ్, సిఐటియు నాయకులు రాజు, స్వామి, నర్సింలు, అక్షిత్ తదితరులు పాల్గొన్నారు.



## భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు

- ఉద్యమ నాయకులు మహ్మద్ అఫ్జల్ ఖాన్

**జయభేరి, మర్చి 23:**

దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణ త్యాగానికి సిద్ధపడ్డ వ్యక్తి భగత్ సింగ్ అని సీనియర్ ఉద్యమ కారులు, కాంగ్రెస్ నాయకులు మహ్మద్ అఫ్జల్ ఖాన్ అన్నారు. భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా శామీర్ పేటలో భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భగత్ సింగ్ దేశ భక్తి అపారమైనదని, ఆయన తన పోరాట పటిమతో ఆంగ్లేయుల కు చెమటలు పట్టించారని తెలిపారు. దేశ స్వాతంత్ర్యం కోసం అహర్నిశలు ఉద్యమించి, ఆంగ్లేయులను గడగడలాడించి, ఉక్కిరిబిక్కిరి చేశారని, చివరకు భారత మాత కోసం నవ్వుతు ఉరి కంభం ఎక్కారని గుర్తు చేశారు.ఆయన త్యాగాన్ని దేశ ప్రజలు ఎప్పటికి మరవరని అన్నారు. భగత్ సింగ్ ఆశయ సాధనకు యువత కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పి నర్సింహా రెడ్డి, అబ్దుల్ రహీం,అజీం ,అనిల్, కిరణ్ ,అయాన్ తదితరులు పాల్గొన్నారు.

## జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన గజ్వేల్ బిజెపి నాయకులు



**జయభేరి, గజ్వేల్, మర్చి 23 :**

మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు జన్మదినం సందర్భంగా గౌచ్చిబౌలి లో వారి నివాసంలో గజ్వేల్ పట్టణ బిజెపి అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్, బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు చేప్యాల వెంకట్ రెడ్డి పుష్పగుచ్చమిచ్చి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి మన్నేం శశిధర్ రెడ్డి, బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు నత్తి శివకుమార్, గజ్వేల్ పట్టణ సీనియర్ నాయకులు నాయిని సందీప్ కుమార్, మాడ్గురి నరసింహా ముదిరాజ్, మంద వెంకట్, హరి కుమార్, రోహిత్ తదితరులు తదితరులు పాల్గొన్నారు.


## విద్యార్థులకు ప్రశంస పత్రాలు, జ్ఞాపికలను అందజేసిన ఎంపీ



**జయభేరి, కుకునూరుపల్లి, మర్చి 23 :**

మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు జన్మదినం సందర్భంగా కుకునూరుపల్లి మండల స్థాయి "టాలెంట్ టెస్ట్" పరీక్షలు బిజెపి, ఎంఆర్ఆర్ యువసేన ఆధ్వర్యంలో నిర్వహించగా ప్రథమ, ద్వితీయ స్థానాల్లో వచ్చిన విద్యార్థులకు మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు వారి నివాసంలో శాలువాతో సన్మానం మరియు సర్టిఫికెట్, మెమొంటోలను విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి కుకునూరుపల్లి మండల అధ్యక్షులు అనుమల సంపత్ రెడ్డి, గజ్వేల్ బిజెపి పట్టణ అధ్యక్షులు మనోహర్ యాదవ్, ఎంఆర్ఆర్ యువసేన అధ్యక్షులు సదానంద్ గౌడ్, కుకునూరుపల్లి మండల ప్రధాన కార్యదర్శి నాగరాజ్, మండల బిజెపి కోశాధికారి మల్లిపెద్ది రమేష్, ప్రథమ బహుమతి విద్యార్థులు హరి ప్రియ రెడ్డి, ఐశ్వర్య, లోకేష్, అవంతి, ప్రవళిక, పల్లవి, ద్వితీయ బహుమతి విద్యార్థులు క్రాంతి కుమార్, నిఖిల్, వర్ష, శరణ్య, సాయి మనస్విక, రాజేష్ చారి మరియు చిన్న రాజు గారి రాజయ్య, కాగిత బాలనర్స్ తదితరులు పాల్గొన్నారు.

## మైసిగండి మైసమ్మ తల్లిని దర్శించుకున్న మాజీ శాసనసభ్యులు



**జయభేరి, దేవరకొండ :**

మైసిగండి మైసమ్మ తల్లిని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,మాజీ దేవరకొండ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ దర్శించుకున్నారు.ఆదివారం మైసమ్మ తల్లి దేవాలయంలో మాజి ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మైసమ్మ తల్లి అనుగ్రహం ప్రతి ఒక్కరు పొందాలి అయన అన్నారు. ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు టివిఎన్ రెడ్డి, నల్ల రఘుమా రెడ్డి తదితరులు ఉన్నారు.

# తప్పుడు ప్రచారంతో పప్పులో కాలు వేసిన బీజేపీ, బియర్ఎస్

- ఆంక్షరెడ్డి పాదయాత్రకు భయపడుతున్న బిఆర్ఎస్
- పాదయాత్రకు భయపడి రోబో ప్రచారం చేస్తున్న బిఆర్ఎస్
- గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్



**జయభేరి, గజ్వేల్, మర్చి 23:**

యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుంకుంట ఆంక్ష రెడ్డి చేపట్టిన చలో రాజ్ భవన్ (ప్రజా పోరు యాత్ర) విజయవంతం అవుతుంటే భయంతో ప్రజలలో తమ పార్టీ అధినేత గజ్వేల్ శాసనసభ్యులు కేసీఆర్ చులకన అవుతున్నాడని బరిదాష్ కాక కొందరు బిఆర్ఎస్ నాయకులు పాదయాత్ర గురించి తప్పుడు ప్రచారం సోషల్ మీడియాలో, వాట్సఅప్ గ్రూప్లో చేస్తున్నారని గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ విమర్శించారు. పాదయాత్ర మొదలు కాకముందు నుంచే ఈ పాదయాత్ర యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఆంక్షా రెడ్డి చేస్తున్నారు వారికి మద్దతుగా సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ నర్సారెడ్డి, గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి, గజ్వేల్ నియోజకవర్గం వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు సీనియర్ నాయకులు మద్దతు పలుకుతూ సంఘీభావంగా వాళ్ళు పాదయాత్ర చేస్తున్నారు అని అన్నారు. మొదటి రోజు సిద్దిపేట జిల్లా కలెక్టర్ కి ఇచ్చిన వినతి పత్రంలో కూడా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆంక్ష రెడ్డి లెటర్ హెడ్ పై ఇవ్వడం జరిగింది. ఈ యాత్రతో గజ్వేల్ ప్రజలు చైతన్యవంతులవుతున్నారని బిఆర్ఎస్ నాయకులు భయపడి రోబో ప్రచారం చేయడం జరుగుతుంది.

సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు తూముకుంట నర్సారెడ్డి కారు, బైకు పై పాదయాత్ర చేస్తున్నట్టు ప్రచారం చేయటం సిగ్గుచేటు, నర్సారెడ్డికి నడుము నొప్పి ఉన్న మాట వాస్తవం వ్యక్తిగత విషయాన్ని సోషల్ మీడియాలో బిఆర్ఎస్ నాయకులు ప్రచారం చేస్తూ పైశాచిక ఆనందం పొందుతున్నారు అని ఎద్దేవ చేశారు. ఇలాంటి గ్లోబల్ ప్రచారాలు మాని శాసనసభ్యుడిగా ఎన్నికైనటువంటి కెసిఆర్ ని గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో కూర్చోబెట్టి ప్రజా సమస్యలు తీర్చాలని లేనియెడల మీ బిఆర్ఎస్ పార్టీని ప్రజలు భూస్థాపితం చేస్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు అజహర్, గుంటుకు శ్రీను, నాంపల్లి బాబూ రావు, ముక్తార్, కొడకండ్ల బాలు, అనంతరావు పల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు



## కెసిఆర్ పై నర్సారెడ్డి పోరాటానికి పొన్నం మద్దతు

- పదేళ్ల పాలనలో చేసిన అక్రమాలను బయట పెడతాం
- రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**జయభేరి, గజ్వేల్, మర్చి 23 :**

కెసిఆర్ పై మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి చేస్తున్న పోరాటానికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ఆదివారం ఉదయం కలిసి ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ఇప్పటికే గత కేసీఆర్ ప్రభుత్వం అమలు చేసిన వివిధ పథకాలు, శాఖల అవినీతిపై దృష్టి పెట్టినట్లు స్పష్టం చేశారు. చట్టం తన పని తాను చేసుకుపోతుందని, తప్పు చేస్తే ఎవరైనా బాధ్యులు కావాల్సిందేనని అన్నారు. రాష్ట్రాన్ని దివాలా తీయించి మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శించడం తగదని హితవు పలికారు. మళ్లీ అధికారంలోకి వస్తామని కెసిఆర్ అనడం కార్యకర్తలను భ్రమల్లో ముంచడమేనని ఎద్దేవా చేశారు.అలాగే నర్సారెడ్డి ఆరోగ్య పరిస్థితులను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి, మేధినిపూర్ శ్రీనివాస్ రెడ్డి, వర్గల్ మోహన్, పాములపర్తి కనకయ్య గౌడ్, సందీప్ రెడ్డి, లింగారెడ్డి, సుఖేందర్ రెడ్డి, నక్క రాములు, తూప్రాన్ భగవాన్ రెడ్డి, కూచారం నరసింహ గౌడ్, జంగం రమేష్ గౌడ్, ఉడేం సారిక శ్రీనివాస్ రెడ్డి, అజ్గర్, దప్పు గణేష్, దత్తర్ పల్లి లక్ష్మణ్, నేత నాగరాజ్ మరియు గజ్వేల్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

# పాదయాత్ర కాదు మోకాళ్ళ యాత్ర చేసిన నిన్ను ప్రజలు నమ్మరు

- గజ్వేల్ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మాట్లాడుతున్న జుబేర్
- ప్రతాప్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు



**జయభేరి, గజ్వేల్, మర్చి 23 :**

ప్రతాప్ రెడ్డి పై లేనిపోని ఆరోపణలు చేస్తే తగిన మూల్యం చెల్లిస్తామని గజ్వేల్ బారాస నేతలు కాంగ్రెస్ నాయకులను హెచ్చరించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నేతలు బెండే మధు, నవాజ్ మీరా, నూనెకుమార్ యాదవ్, జుబేర్ పాషా, గూడెం కృష్ణారెడ్డి, రమేష్ గౌడ్, బొగ్గుల చందు మాట్లాడారు నర్సారెడ్డి పాదయాత్ర పేరుతో దొంగ యాత్ర చేస్తున్నారని ప్రజలను మోసం చేయడానికి యాత్రలు చేపట్టారని వారు తెలిపారు. గ్రామాలలో కెళ్తే ప్రభుత్వంపై ప్రజలలో తీవ్ర వ్యతిరేకత ఎదురవుతుందని పాదయాత్ర చేస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ నాయకులు మతిభ్రమించి మాట్లాడుతూ ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. ఎక్కడ పదవి పోతుందో అని అధిష్టానం ముప్పు పొందటానికే నర్సారెడ్డి పాదయాత్రలు చేస్తున్నారని తెలిపారు.

నర్సారెడ్డి స్కూటీపై, డీజే వెనుక నిలబడి, పాదయాత్రలు చేస్తున్నారని హాస్యాస్పదంగా మాట్లాడారు. గత ప్రభుత్వం లో గజ్వేల్ నియోజకవర్గం 10 వేల కోట్లతో అభివృద్ధి చేసి గజ్వేల్ రూపురేఖలు మార్చిన ఘనత కేసీఆర్ దేనని తెలిపారు. ప్రతాప్ రెడ్డికి అధికారం ఉన్నా లేకపోయినా అనునిత్యం ప్రజల మధ్యలో ఉంటూ ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ ప్రజల కష్టసుఖాల్లో పాల్పంచుకుంటున్నారన్నారు. కాంగ్రెస్ నాయకులకు దమ్ము ధైర్యం ఉంటే ప్రతాప్ రెడ్డి చేసిన ఆరోపణలు అవినీతి అక్రమాలు రుజువు చేయాలని డిమాండ్ చేశారు.

గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి మతిభ్రమించి మాట్లాడుతున్నారని తెలిపారు. మాజీ సీఎం కేసీఆర్ పై ప్రతాప్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించబోమని హెచ్చరించారు. ప్రజలు నీకు ఎన్నికలలో డిపాజిట్లు రాకుండా గల్లంత చేసిన నీకు బుద్ధి రాలేదని టిఆర్ఎస్ నాయకులు ఎద్దేవా చేశారు.

ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పనుగంట్ల శ్రీనివాస్ గౌడ్, జిల్లా యువజన అధ్యక్షుడు దేవగనిక నాగరాజు, మాజీ జెడ్పిటిసి బొల్లారం ఎల్లయ్య, మరికంటి కనకయ్య, కోఆప్షన్ మేంబర్ ఉమర్, సీనియర్ నాయకులు నర్సింగరావు హనుమంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేతా

- ఆర్థిక సహాయం చేస్తున్న మ్యాకల కనకయ్య ముదిరాజ్



**జయభేరి, మార్కుక్, మర్చి 23 :**

సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం పాములపర్తి గ్రామనికి చెందిన నిల సాయిలు వయస్సు 45 గత వారం రోజుల క్రితం అనారోగ్యం తో మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న మార్కుక్ మండల్ బిసి సెల్ అధ్యక్షుడు సిద్దిపేట్ జిల్లా ముదిరాజ్ సంఘం ఉప అధ్యక్షుడు మ్యాకల కనకయ్య ముదిరాజ్ మృతుడి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు వారితో పాటు పాములపర్తి బి ఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పిట్ల మహేష్ చిన్న బోయిని మురళి కృష్ణ నిల నర్సింలు కిష్టయ్య కొట్టాల మహేష్ తదితరులు వున్నారు.

# త్వరలో విలేజ్ రెవెన్యూ ఆఫీసర్ల నియామకం

**జయభేరి, హైదరాబాద్, మార్చి 23:**

తెలంగాణ ప్రభుత్వం రెవెన్యూ శాఖకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో వీఆర్వో, VRA వ్యవస్థను పునరుద్ధించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇందులో భాగంగా రెవెన్యూ గ్రామానికి అధికారిని నియమించడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. రెవెన్యూ శాఖలో కొత్తగా గ్రామ పాలన అధికారుల (GPO) పోస్టులు మంజూరు చేశారు. ఈ మేరకు ఆర్థిక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. దాంతో 10,954 గ్రామ రెవెన్యూ అధికారుల పోస్టులు ఏర్పడ్డాయి. మాజీ వీఆర్వోలు, మాజీ వీఆర్ఏల నుంచి మొదట ఆప్షన్స్ తీసుకుని, తరువాత నియామకాలు చేపట్టనున్నట్లు ఆర్థిక శాఖ తాజా ఉత్తర్వులలో పేర్కొంది. గత ఏడాది డిసెంబర్ 28 వరకు వీఆర్వోలు, వీఆర్ఏల పునరుద్ధరణకు సంబంధించి ప్రక్రియ పూర్తి చేయాలని తెలంగాణ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ చీఫ్ కమిషనర్ నవీన్ మిట్టల్ ఉత్తర్వులు జారీ చేశారు.తెలంగాణలో మొత్తం 10,954 వరకు రెవెన్యూ గ్రామాలు ఉన్నాయి. ప్రతి గ్రామానికి ఒక రెవెన్యూ అధికారిని నియమించాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. గతంలో ఉన్న వీఆర్ఏ, వీఆర్వోలను బీఆర్ఎస్ ప్రభుత్వం ఇతర శాఖల్లోకి బదిలీ చేసింది. ధరణి పోర్టల్ వచ్చాక, వారిని రెవెన్యూ శాఖ నుంచి ఇతర శాఖలకు బదిలీ చేశారు. అయితే మాజీ వీఆర్వో, వీఆర్ఏలను తిరిగి రెవెన్యూ శాఖలోకి తీసుకువచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు చేపట్టింది.

**భూ భారతి చట్టంతో అమల్లోకి కొత్త విధానాలు**

తెలంగాణ ప్రభుత్వం గత అసెంబ్లీ సమావేశాల్లో ధరణి రిజిస్ట్రేషన్ ని రద్దు చేస్తూ భూ భారతి చట్టం తీసుకొచ్చింది. ఈ చట్టంలో భాగంగా వీఆర్వో, వీఆర్ఏ వ్యవస్థను జీపీవో (గ్రామ పాలనా అధికారులు)గా తీసుకురావాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. బీఆర్ఎస్ హయాంలో రెవెన్యూ శాఖలో సంస్కరణల పేరిట వీఆర్ఏ, వీఆర్వో వ్యవస్థను రద్దు చేశారు.

## జిల్లాలో టెన్త్ పేపర్ లీక్

**జయభేరి, నల్గొండ:**

నకిరేకల్ పట్టణం కడపర్తి రోడ్ లోని ఎస్ఎల్ బీసీ బాలుర గురుకుల పాఠశాల సెంటర్ లో తెలుగు పేపర్ లీక్ కలకలం రేపింది. విద్యాశాఖ,పోలీసుల నిర్లక్ష్యం బయటపడింది. శుక్రవారం ఉదయం విద్యార్థులకు ప్రశ్నా పత్రం ఇచ్చిన 10 సెకన్ ల వ్యవధిలోనే సోషల్ మీడియాలో ప్రశ్నాపత్రం చక్కర్లు కొట్టింది. పేపర్ లీక్ వ్యవహారంలో విద్యాశాఖ అధికారుల ప్రమేయం విద్యార్థి సంఘాలు పై అనుమానం వ్యక్తం చేస్తున్నాయి. విషయం బయటకు పొక్కకుండా అధికారులు జాగ్రత్త పడ్డారు. గుట్టు చప్పుడు కాకుండా విచారణ చేపట్టారు. ఎగ్జామ్ సెంటర్ లోకి మొబైల్ ఎలా వెళ్లిందనే దానిపై ఆరా తీస్తున్నారు. ఎగ్జామ్ సెంటర్ నుంచి వాట్సాప్ ద్వారా ప్రశ్నపత్రం బయటకు వచ్చింది. క్షణాల్లో సదరు ఎగ్జామ్ సెంటర్ కు జీరాక్స్ ద్వారా ఆన్సర్ షీట్స్ అందించారన్న ఆరోపణలు వచ్చాయి. ప్రైవేట్ స్కూల్స్ తో విద్యాశాఖ అధికారులు కుమ్మక్కైనట్టు విద్యార్థి సంఘాల ఆరోపణ.




# రైజర్స్ ధనాధన్

అందరూ ఊహించినట్లుగా గత సీజన్‌కు కొనసాగింపా? అన్నట్లుగా సన్‌రైజర్స్ బ్యాటర్లు ఆది నుంచే వీరవిహారం చేశారు. ప్రత్యర్థి ఎవరన్నది లెక్కచేయని నైజంతో బరిలోకి దిగిన రైజర్స్ ఓపెనర్లు అభిషేక్ (11 బంతుల్లో 24, 5 ఫోర్లు), హెడ్.. రాయల్స్ బౌలర్లకు పట్టపగలే చుక్కలు చూపించారు. ఫజుల్లా ఫారుఖీ వేసిన ఇన్నింగ్స్ తొలి ఓవర్‌లో వరుసగా రెండు ఫోర్లు బాదిన అభిషేక్ తన ఉద్దేశమేంటో చెప్పకనే చెప్పాడు. మరో ఎండ్‌లో హెడ్ తానేం తక్కువ కాదన్నట్లు బౌండరీలు బాదడంతో రైజర్స్ స్కోరు మొదటి నుంచే రాకెట్ వేగాన్ని తలపించింది. ఫారుఖీ వేసిన 3వ ఓవర్‌లో అభిషేక్ హ్యాట్రిక్ ఫోర్లతో చెలరేగితే హెడ్ భారీ సిక్స్‌తో విరుచుకుపడ్డాడు. బౌలింగ్ మార్పుగా వచ్చిన తీక్షణ..అభిషేక్‌ను ఔట్ చేయడంతో తొలి వికెట్‌కు 45 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. అభిషేక్ ఔటయ్యాడని ఊపిరి తీసుకునేంత లోపే ఇషాన్ రూపంలో మరో సునామీ రాయల్‌స్‌ను ముంచెత్తింది. రెండో బంతి నుంచే దంచుడు మొదలుపెట్టిన ఇషాన్.. మళ్లీ వెను దిరిగి చూసుకోలేదు. హెడ్ బాదుడుకు జోఫ్రా ఆర్చర్ బలయ్యాడు. ఐదో ఓవర్లో అతడు వరుస బంతుల్లో 4,6,0,4,4,4తో 23 పరుగులు స్కోరు బోర్డుకు జతచేశాడు. పవర్‌ప్లే పూర్తయ్యేసరికి రైజర్స్ వికెట్ నష్టానికి 94 పరుగులు చేసింది. తుషార్ 10వ ఓవర్‌లో భారీ షాట్ ఆడబోయిన హెడ్.. హెట్‌మైర్ క్యాచ్‌తో రెండో వికెట్‌గా వెనుదిరుగడంతో 85 పరుగుల రెండో వికెట్ భాగస్వామ్యానికి బ్రేక్ పడింది. ఇక తన వంతు అన్నట్లు నితీశ్‌కుమార్‌రెడ్డి వచ్చి రావడంతోనే రాయల్స్ బౌలర్లకు ఫోర్‌తో స్వాగతం పలికాడు.

ఈ సీజన్‌లో తొలిసారి సన్‌రైజర్స్‌కు ఆడుతున్న ఇషాన్‌కిషన్ తన సత్తాఏంటో చేతల్లో చూపెట్టాడు. జాతీయ జట్టులో రీఎంట్రీ కోసం ఎదురుచూస్తున్న ఈ జార్ఖండ్ డైనమైట్ పవర్ హిట్టింగ్‌తో అభిమానులను అలరించాడు. ఎక్కడా గేర్ మార్చకుండా ఆడిన ఇషాన్..ఆర్చర్ 13వ ఓవర్‌లో వరుసగా రెండు సిక్స్‌లతో 25 బంతుల్లోనే అర్ధసెంచరీ మార్క్ అందుకున్నాడు. ఇక లాభం లేదనుకుని తీక్షణను తీసుకొచ్చిన కెప్టెన్ పరాగ్ ప్రయత్నం నెరవేరింది. షాట్ ఆడే ప్రయత్నంలో మిడాఫ్‌లో జైస్వాల్ క్యాచ్‌తో నితీశ్ వెనుదిరుగడంతో రైజర్స్ 2083 స్కోరు చేరింది. దీంతో తక్కువ ఓవర్లలో 200 మార్క్ అందుకున్న జట్టుగా రైజర్స్ నిలిచింది. ఓవైపు వికెట్లు పడుతున్నా..ఇషాన్ మాత్రం ఒత్తిడికి లోనుకాకుండా నింపాదిగా బ్యాటింగ్ కొనసాగించాడు. మరోవైపు క్రీజులోకి వచ్చిన క్లాసెన్ (34).. కిషన్‌కు జత కలువడంతో ఇన్నింగ్స్ స్వరూపం మారిపోయింది. ఆర్చర్ 18వ ఓవర్‌లో క్లాసెన్ 4, 4, 4, 4 బాదితే కిషన్ మరో ఫోర్‌తో 23 పరుగులు జతకలిశాయి. సందీప్‌శర్మ 19వ ఓవర్‌లో క్లాసెన్ క్యాచ్ ఔట్‌గా వెనుదిరుగగా, వరుసగా రెండు సిక్స్‌లతో ఇషాన్ రైజర్స్ అరంగేట్రం మ్యాచ్‌లోనే సూపర్ సెంచరీతో కదంతొక్కాడు. 2016 నుంచి ఐపీఎల్ ఆడుతున్న ఇషాన్‌కు ఈ లీగ్‌లో ఇదే తొలి శతకం. గతంలో అతడి అత్యుత్తమ స్కోరు 99. జురెల్, భారీ లక్ష్యఛేదనలో రాజస్థాన్‌కు సరైన శుభారంభం దక్కలేదు. 24 పరుగులకే జైస్వాల్ (1), కెప్టెన్ పరాగ్ (4) స్వల్ప స్కోర్లకే వెనుదిరిగారు. ఈ క్రమంలో జురెల్, శాంసన్..రైజర్స్ బౌలర్లను సమర్థంగా ఎదుర్కొన్నారు. వీరిద్దరూ దూకుడే లక్ష్యంగా ఆడుతూ లక్ష్యాన్ని అంతకంతకు కరిగించే ప్రయత్నం చేశారు. భారీ షాట్లతో విరుచుకుపడుతూ అభిమాలను అలరించారు. ఇన్నింగ్స్ సాఫీగా సాగుతున్న క్రమంలో శాంసన్, జురెల్ వెంటవెంటనే ఔట్ కావడంతో రాజస్థాన్ ఓటమి ఖరారైంది. ఆఖర్లో హెట్‌మైర్(42), శుభమ్ దూబే(34 నాటౌట్) ఆకట్టుకున్నా లాభం లేకపోయింది.

సంక్షిప్త స్కోర్లు: హైదరాబాద్: 20 ఓవర్లలో2866(ఇషాన్ కిషన్ 106 నాటౌట్, హెడ్ 67, తుషార్ 344, తీక్షణ 252), రాజస్థాన్: 20 ఓవర్లలో 2426(జురెల్ 70, శాంసన్ 66, హర్షల్ 234, సిమ్రన్‌జీత్ 246)

**ఐపీఎల్‌లో అత్యధిక టీమ్ స్కోర్లు**


2873 హైదరాబాద్ X బెంగళూరు 2024
2866 హైదరాబాద్ X రాజస్థాన్ 2025
2773 హైదరాబాద్ X ముంబై 2024

**ఒక మ్యాచ్‌లో హయ్యస్ట్ రన్స్**

549 ఎస్‌ఆర్‌హెచ్ Xఆర్‌సీబీ (2024)
528 ఎస్‌ఆర్‌హెచ్ X రాజస్థాన్ (2025)
523 ఎస్‌ఆర్‌హెచ్ Xముంబై (2024)

**అత్యధిక పరుగులు ఇచ్చుకున్న బౌలర్**

076 ఆర్చర్ (2025)
073 మోహిత్‌శర్మ (2024)
070 బాసిల్ థంపీ (2018)



# సమ్మర్‌లో ఈ చిన్న టిప్ పాటిస్తే చాలు..

■ **వేసవిలో సన్ ట్యాన్ నుంచి రక్షణ ప్రతి ఒక్కరికీ అవసరం. అయితే వేలకు వేలు ఖర్చు చేయకుండా ఇంట్లో ఈజీగా సన్ ట్యాన్ నుంచి తప్పించుకోవచ్చు. మిగతా వివరాలు ఇలా తెలుసుకుందాం..**

వేసవి కాలం వచ్చేసింది. ఎండలో తిరిగితే అందరికీ సన్ ట్యాన్ పడుతుంది. అయితే, ఈ ట్యాన్ పడటానికి ముందే జాగ్రత్త పడండి. సహజ మార్గాల్లో మీ సౌందర్యాన్ని కాపాడుకోండి. ఇంట్లో కొన్ని సాధారణ పదార్థాలతో ట్యాన్ నుంచి మిమ్మల్ని కాపాడుకోండి. ప్రత్యేక ఫేస్ ప్యాక్ ని ఎలా తయారు చేయాలి? వివరాలు తెలుసుకోండి. చేతులు, కాళ్లపై పడిన ట్యాన్ ను తొలగించటానికి సులభమైన మార్గాలు తెలుసుకోండి.

బయటకు వెళ్లాల్సిందేనా? షాపింగ్ నుంచి ఇతర పనుల కోసం బయటకు వెళ్లాల్సిందే. ఆఫీసుకు వెళ్లే వారు ప్రతి రోజు బయటకు వెళ్లాల్సిందే. అందువల్ల ఈ వేసవిలో కాలే ఎండ వల్ల పడే ట్యాన్ ను కొన్ని చిన్న పదార్థాలతో తొలగించవచ్చు.

ట్యాన్ పడితే, ఇంట్లోని వంటగదిలో ఉన్న శనగ పిండి, పచ్చి పసుపుతో త్వరగా తొలగించవచ్చు. చేతులు, కాళ్లపై పడిన ట్యాన్‌ను తొలగించడానికి శనగపిండి, పచ్చి పసుపు ప్యాక్ వేసుకోవచ్చు. అలాగే ముఖానికి కూడా ఈ ప్యాక్ ని వాడవచ్చు. ఒక గిన్నెలో శనగపిండి తీసుకొని, కొంచెం పచ్చి పసుపు పేస్ట్ కలపండి. దానితో పాటు పులిసిన పెరుగు కలపండి. ఈ మిశ్రమాన్ని చేతులు, కాళ్ళు మెడపై బాగా పూసి 20 నిమిషాలు ఉంచి కడిగివేయండి. సన్ ట్యాన్ తొలగిపోతుంది.

శనగపిండి లేదా పచ్చి పసుపు మాత్రమే కాదు, పులిసిన పెరుగుతో కలిపితే మరింత ప్రభావం కనిపిస్తుంది. పులిసిన పెరుగు ట్యాన్‌ను తొలగించడంలో మాత్రమే కాకుండా చర్మానికి తేమను అందిస్తుంది. కాబట్టి ఈ వేసవి కాలంలో పులిసిన పెరుగు ఫేస్ ప్యాక్ వేసుకోవచ్చు.

ఇంకా ఇంట్లో ఉన్న మసూర్ దాల్ చర్మానికి చాలా మేలు చేస్తుంది. మసూర్ దాల్ చర్మ సంరక్షణకు ఉపయోగపడుతుంది. మీరు చర్మ సంరక్షణ కోసం మసూర్ దాల్ ను ఉపయోగించవచ్చు. నిపుణుల ప్రకారం, సహజ క్లీన్జర్, ఎక్స్ఫోలియేటర్ గా మసూర్ దాల్ చాలా ప్రభావవంతంగా పనిచేస్తుంది.

అయితే, బయటకు వెళ్లేముందు తప్పనిసరిగా ముఖం, చేతులు, కాళ్లకు సన్‌స్క్రీన్ రాసుకొని వెళ్లాలి. మేఘాలతో కూడిన రోజుల్లో సన్‌స్క్రీన్ వాడాలి. ఉదయం బయటకు వెళ్లేముందు సన్‌స్క్రీన్ వేసుకోవడం మర్చిపోవద్దు.



## నూతన సంవత్సర పంచాంగం ఆవిష్కరణ

■ **ఉమ్మడి మెదక్ ఎమ్మెల్సీ యాదవ రెడ్డి**

**జయభేరి, గజ్వేల్, మర్చి 23 :**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో వాసవి మాత చలివేంద్రం నిర్వాహకుల ఆధ్వర్యంలో పంచాంగ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి హాజరై నూతన సంవత్సర పంచాంగం ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..శ్రీ మురళీకృష్ణ ఆలయంలో ఈ కార్యక్రమం నిర్వహించడం ఆధ్యాత్మిక శోభ అలుముకుందని. ప్రతి మనిషి జీవితంలో పంచాంగం విషయాలు ఎంతో అవసరం అని వాటి ద్వారానే ఇది నక్షత్రాలు మంచి రోజులు చూడడం జరుగుతుందని ఇది మనిషి జీవిత గమ్యానికి ఎంతో తోడ్పడుతుందన్నారు. వాసవి మాత చలివేంద్రం ఆధ్వర్యంలో పంచాంగ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం ఎంతో సంతోషం అన్నారు. అనంతరం మున్సిపల్ మాజీ చైర్మన్ ఎన్సీ రాజమౌళి మాట్లాడుతూ శ్రీ వాసవి మాత చలివేంద్రం నిర్వాహకులైన అంతునూరి శివకుమార్.తోట బిక్షపతి. ఒక మంచి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని కొనియాడారు గజ్వేల్ పట్టణానికి వివిధ పనుల నిమిత్తం చుట్టుపక్కల గ్రామాల నుండి ప్రతినిత్యం ఇక్కడికి రావడం జరుగుతుంది ఈ ఎండాకాలంలో వారి దాహార్తిని తీర్చే విధంగా ఇందిరాపార్క్ చౌరస్తా వద్ద గత ఆరు సంవత్సరాలుగా వీరు నిర్వహిస్తున్న ఈ చలివేంద్రం ఎందరికో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఏఈ మారుతి. బిజెపి నాయకులు మాదాడి జస్వంత్ రెడ్డి, నంగునూరు సత్యనారాయణ,సిద్ధి బిక్షపతి, ఆదిమూలం నారాయణ, ఉప్పల వెంకటేశం, మెట్ రాములు,.ఎ ఎంసీ డైరెక్టర్లు సిద్దిపేట శ్రీనివాస్, ఉప్పల శ్రీనివాస్, గోలి సంతోష్, మర్యాల శ్రీనివాస్, మర్యాల లింగం, అత్తెల్లి శ్రీనివాస్, శ్రీ కృష్ణాలయం కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం జన్మదిన వేడుకలు



**జయభేరి, పరకాల, మార్చి 23:**


పరకాల నియోజకవర్గ కేంద్రంలోని పరకాల పట్టణంలో బస్టాండ్ కూడలి (రాజధాని టీ ప్యాలెస్) ఎదురుగా తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరిగారి ప్రీతం జన్మదినాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి పరకాల మండల ఎస్సీ విభాగం అధ్యక్షులు బొమ్మకంటి చంద్రమౌళి ఆధ్వర్యంలో కేక్ కట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా బొమ్మకంటి చంద్రమౌళి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ సంక్షేమానికి 20,232 కోట్ల రూపాయలను మంజూరు చేసిందని, దీనిని దళిత సామాజిక వర్గానికి చెందిన అందరూ వినియోగించు కోవాలని, దళితుల సంక్షేమం కోరే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అని, రాజీవ్ యువ వికాసం ద్వారా కూడా ఉపాధి కల్పనకు కృషి చేస్తున్నదని, తద్వారా ఈ ఘనత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కల సారాధ్యంలో ఎస్సీ సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది. అలాగే అసెంబ్లీ సమావేశాల్లో దేశంలో ఏ రాష్ట్రంలో చేయనీ ఏబిసిడి వర్గీకరణ కోసం చట్టబద్ధత కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీదని ఎస్సీల పట్ల చొరవ చూపినందుకు గాను హర్షం వ్యక్తం పరుస్తూ దీనికి కృషి ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరిగారి ప్రీతం తోడవడం ఆనందదాయకమని, ప్రజా పాలనలో అభివృద్ధి ప్రదాత పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అత్యంత కీలకంగా నియోజకవర్గంలోనీ ఎస్సిల సంక్షేమానికి పాటుపడే రీతిలో పనిచేస్తున్నారని, అలాగే వచ్చే కార్పొరేషన్ రుణాలు కూడా ఎస్సీ సామాజిక వర్గాల అందరికీ సమన్యాయం చేస్తారని కాబట్టి దీనిని ప్రతి ఒక్కరు నిరుద్యోగులు బాగుపడాలనే రీతిలో రాజీవ్ యువ వికాసం ద్వారా కార్పొరేషన్ రుణాలు అందించే విదంగా అనుక్షణం ప్రజాహితమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల పట్టణ సమన్వయ కమిటీ సభ్యులు, మాజీ ఎంపీపీ ఒంటేరు రామ్మూర్తి, కాంగ్రెస్ నాయకులు చెరుపెల్లి మొగిలి, ఒంటేరు వరుణ్, మడికొండ సంపత్, బొచ్చు రవి, బొచ్చు జితేందర్, బొచ్చు మోహన్, గోట్టే రమేష్, బొచ్చు జెమిని, దుప్పటి సాంబశివుడు, బొచ్చు అనిల్, కోడెపాక రాకేష్, మంద నరేష్, జూపాక కిషన్, బొచ్చు రవికుమార్, కొండమల్ల రాజు, బొచ్చు ప్రవీణ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## జై బాపు జై భీమ్ జై సంవిధాన్ ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి



**జయభేరి, ఎల్బీనగర్ :**

రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్ల నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఆరాంగర్ లోని గ్రాండ్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన జై బాపు, జై భీమ్ జై సంవిధాన సమావేశనికి ముఖ్య అతిథులుగా టీపీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్ CWC ప్రత్యేక ఆహ్వానితులు చల్ల వంశీ చందర్ రెడ్డి జై బాపు జై భీమ్ జై సంవిధాన ఇంచార్జ్ వినోద్ కుమార్. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి, రామకృష్ణా పురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పున్న గణేష్ నేత, కాంగ్రెస్ పార్టీ నాయకులు జెల్ల జగన్నాథం, బొడ్డుపల్లి మహేందర్, కళ్యాణ్ యాదవ్, చిలుక రాజు సాయి కుమార్, జిల్లా నాయకులు మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# కుర్రాళ్ల డ్రీమ్ గర్ల్..!

సౌత్ ఇండస్ట్రీలో టాప్ హీరోయిన్. కానీ కెరీర్ మంచి ఫాంలో ఉండగానే చర్మ సమస్యలతో ఇండస్ట్రీకి దూరమయ్యింది. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆ ముద్దుగుమ్మ తనకున్న చర్మ సమస్య గురించి చెబుతూ.. ఆ కారణంగానే సినిమాల నుంచి తప్పుకున్నట్లు వెల్లడించింది. అలాగే తన కనుబొమ్మలు, కనురెప్పలు సైతం తెల్లగా మారడాన్ని గమనించానని చెప్పుకొచ్చింది. ఆమె మరెవరో కాదు.. హీరోయిన్ ఆండ్రియా జెరెమియా. తెలుగుతోపాటు తమిళం, మలయాళం భాషలలో పలు చిత్రాల్లో నటించి పాపులారిటీ తెచ్చుకుంది. అలాగే మ్యూజిక్ డైరెక్టర్ అనిరుథ్ తో ప్రేమాయణం, బ్రేకప్ కారణంగా నిత్యం వార్తలలో నిలిచింది. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో ఆండ్రియా మాట్లాడుతూ.. “నేను నిద్ర లేచినప్పుడల్లా నా కనుబొమ్మలు, కనురెప్పలు తెల్లగా మారడం గమనించాను. నా శరీరంపై రోజూ కొత్త మచ్చలు కనిపించాయి. నా రక్త పరీక్షలన్నీ సాధారణంగానే ఉన్నాయి. కానీ చర్మంపై ఆ సమస్యలు ఎందుకు వచ్చాయో అర్థం కాలేదు. ఇది తెలియని విషం లేదా భావోద్వేగ ఒత్తిడి వల్ల కావచ్చునని వైద్యులు నాకు చెప్పారు” అని ఆండ్రియా జెరెమియా అన్నారు. వడ చెన్నై’ సినిమా తర్వాత తన చర్మ సమస్య బయటపడిందని.. దీంతో సినిమాలకు దూరంగా ఉన్నట్లు తెలిపింది. “నేను ప్రేమలో మోసపోయానని.. అందుకే ఇండస్ట్రీకి దూరమయ్యానని రూమర్స్ సృష్టించారు. కానీ నా ఆరోగ్య పరిస్థితి గురించి మాట్లాడకూడదని నిర్ణయించుకున్నాను. కొన్నాళ్లకు రీఎంట్రీ ఇచ్చాను. సమస్యలను ఎదుర్కోవడానికి కనీసం ఒక సంవత్సరం పడుతుంది” అని అన్నారు. ఆక్యుపంక్చర్ తనకు పనిచేసిందని చెప్పుకొచ్చింది. జీవనశైలిలో మార్పులు చేసుకోవడం కారణంగా సమస్యలు తగ్గాయని.. జీవనశైలిలో మార్పు, పని తగ్గించడం.. తన పెంపుడు కుక్కతో ప్రశాంతమైన జీవితం గడిపానని. ‘మాస్టర్’ , ‘పిసాసు’ వంటి సినిమాలు చేసినప్పుడు, ఎవరికీ దాని గురించి తెలియదు అని తెలిపింది. ప్రస్తుతం మాస్క్ సినిమాలో రుహాని శర్మతో కలిసి ముఖ్యమైన పాత్రను పోషిస్తుంది.



# ఆనందంలో తేలిపోతున్న ముద్దుగుమ్మ..

రెబల్ స్టార్ ప్రభాస్ తో సినిమా ఛాన్స్ వచ్చిందంటే హీరోయిన్స్ ఎగిరి గంతేస్తున్నారు. ప్రస్తుతం ప్రభాస్ రేంజే వేరు. గ్లోబల్ వైడ్ గా ప్రభాస్ కు ఫ్యాన్ ఫాలోయింగ్ ఉన్న విషయం తెలిసిందే. డార్లింగ్ సినిమా రిలీజ్ అవుతుందంటే మనతో పాటు విదేశీ అభిమానులు కూడా ఆసక్తిగా ఎదురుచూస్తుంటారు. ప్రస్తుతం ప్రభాస్ వరుస సినిమాలను లైనప్ చేశారు. సలార్, కల్కి సినిమాలతో భారీ హిట్ అందుకున్న ప్రభాస్ ఇప్పుడు అరడజను సినిమాలను లైనప్ చేసి ఆయా షూటింగ్స్ తో బిజీగా ఉన్నారు. ప్రభాస్ త్వరలో రాజా సాబ్ సినిమాతో ప్రేక్షకులను పలకరించనున్నాడు. మారుతి దర్శకత్వంలో ఈ సినిమా తెరకెక్కుతుంది. ఈ సినిమాలో ప్రభాస్ డ్యూయల్ రోల్ లో కనిపించనున్నాడు. ఆతర్వాత సందీప్ రెడ్డి వంగ దర్శకత్వలో స్పిరిట్ సినిమా చేస్తున్నాడు. వీటితోపాటు హను రాఘవపూడి డైరెక్షన్ లో ఓ సినిమా, సలార్ 2, కల్కి 2లతో పాటు మరో సినిమా కూడా ఉందని తెలుస్తుంది. ఇదిలా ఉంటే ఓ హీరోయిన్ తాజాగా ప్రభాస్ తో నటించడం పై ఆసక్తికర కామెంట్స్ చేసింది. ప్రభాస్ తో సినిమా చేయడం తన లైఫ్ లో ఓ మైలు రాయి అని చెప్పుకొచ్చింది ఆ ముద్దుగుమ్మ. ఇంతకూ ఆ హాట్ బ్యూటీ ఎవరో తెలుసా.? తమిళ్ ఇండస్ట్రీ నుంచి ఇప్పుడు టాలీవుడ్ వైపు అడుగులేస్తున్న మాళవిక మోహనన్. ఈ బ్యూటీ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. తమిళ్ లో వరుసగా సినిమాలు చేసింది రజినీకాంత్, దళపతి విజయ్, ధనుష్ లాంటి స్టార్ హీరోల సినిమాల్లో నటించి మెప్పించింది. ఇక ఇప్పుడు ప్రభాస్ నటిస్తున్న రాజా సాబ్ సినిమాతో హీరోయిన్ గా అడుగు పెట్టనుంది. గతంలో ఈ భామ ప్రభాస్ గురించి అతని మంచితనం గురించి అలాగే ఆయన షూటింగ్ కు పంపించే ఫుడ్ గురించి తెలిపింది. తాజాగా ప్రభాస్ తో నటించడం జీవితంలో ఓ మైలు రాయి అంటూ తన ఆనందాన్ని వ్యక్తం చేసింది.

Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com